నెత్తిన ముల్లె.. చంకన పిల్ల

- రాజన్న దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి తరలి వస్తున్న జనం
- మొదలైన శివరాత్రి సందడి
- రాజన్న సన్నిధిలోనే జాగారం
- జాతరకు ప్రత్యేక బస్సులు




రాజన్న సన్నిధికి తరలివస్తున్న భక్తులు

వేములవాడరూరల్: నెత్తిన ముల్లె, చంకన పిల్లను ఎత్తుకుని పల్లె ప్రజలు రాజన్న సన్నిధికి బారులు తీరారు. రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా, దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో మూడు రోజుల పాటు జరిగే శివరాత్రి జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు. శివరాత్రికి రాజన్న సన్నిధిలో జాగారం చేయడం ఆనవాయితీ. నాడు మూడు రోజులు ముందుగానే ఎడ్ల బండ్లపై బయల్దేరి రాజన్న సన్నిధిలో మూడు రాత్రులు నిద్ర తీసి కుటుంబ సమేతంగా దర్శనం అనంతరం తిరిగి వెళ్లేవారు. ప్రస్తుతం ఆర్టీసీ యాజమాన్యం జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని జిల్లాల నుంచి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పిస్తోంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న కొంతమంది భక్తులు అభిప్రాయాలు..

ఇక్కడే జాగారం



నా చిన్నప్పటి నుంచి వేములవాడ రాజన్న దగ్గరికి వస్తున్నా. ప్రతి శివరాత్రి ఇక్కడే జాగారం చేస్తాం. మూడు రోజుల పాటు కుటుంబంతో ఇక్కడే ఉంటాం.

– ఎక్కల్‌దేవి గంగు, నిజామాబాద్ జిల్లా

మా ఇంటి ఇలవేల్పు



రాజన్న మా ఇంటి ఇలవేల్పు. మా ఇంట్లో ఏ శుభ కార్యం చేసినా ముందుగా రాజన్న దగ్గరికి వచ్చి మొక్కులు తీర్చుకుంటాం. ప్రతి శివరాత్రికి ఇంటిల్లిపాది మొక్కులు చెల్లించి జాగారం చేస్తాం

– కొమ్ముల నాగమ్మ, మెట్‌పల్లి

ప్రతీ సంవత్సరం వస్తాం



ప్రతి శివరాత్రికి రాజన్న సన్నిధికి వస్తాం. మాకు రాజన్న అంటే ఎనలేని ప్రీతి. మా కష్టాలు, నష్టాలు అన్ని ఆయననే చూసుకుంటాడు. ఆయన మొక్కుల తరువాతనే మిగతా మొక్కులు తీర్చుకుంటాం.

– ఎ.లక్ష్మి, వెల్లుల్ల, జగిత్యాల జిల్లా

రెండు రోజులు ఇక్కడే..



ఎములాడ అంటేనే శివరాత్రి జాతర ప్రతి శివరాత్రి జాతరకు కుటుంబ సభ్యులందరం వస్తాం. మాకు ఇక్కడే జాగారం ఆనవాయితీ. సంతోషంగా రెండు రోజులు ఉండి పోతాం.

– రాజవ్వ, ఆర్మూర్

సౌకర్యాలు బాగున్నాయి



వేములవాడ శివరాత్రి జాతర కోసం ఏర్పాట్లు బాగున్నాయి. ఉచిత బస్సులో ప్రయాణికులను పంపించడం చాలా సంతోషంగా ఉంది. గతంలో ఇలా ఎప్పుడూ ఏర్పాట్లు చేయలేదు.

– రాజు, వెల్మల

కుటుంబంతో వస్తా



నేను మా కుటుంబంతో ప్రతి సంవత్సరం వస్తాం. కానీ గతంలో లేనివిధంగా ఈ సంవత్సరం ఏర్పాట్లు కనబడుతున్నాయి. ఈ ఏర్పాట్ల మధ్య రాజన్నను దర్శించుకోవడం సంతోషంగా ఉంది.

– నేమూరి మహేశ్, మెట్‌పల్లి

మా అయ్యనే మాకు స్వర్గం



శివరాత్రికి మా అయ్య దగ్గరికి వస్తేనే మాకు ఆనందం. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆయన దగ్గరనే జాగారం చేసుకుంటాం. కాళ్లు, చేతులు మంచిగున్నన్ని రోజులు ఆయన దగ్గరికే వస్తాను.

– మల్లుబాయి, వేంపల్లి

క్లుప్తంగా

గుంత మూసివేత



గుంతను మూసివేసిన పంచాయతీ సిబ్బంది

సాక్షి ఎఫెక్టు

రుద్రంగి: మండల కేంద్రంలో దుర్గమ్మ ఆలయానికి వెళ్లే దారిలో కల్వర్టు పైపు ధ్వంసమై గుంత ఏర్పడి ప్రమాదకరంగా ఉందని శుక్రవారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన 'దారిలో గుంత.. ప్రజలకు చింత' కథనానికి అధికారులు స్పందించారు. పంచాయితీ సిబ్బందితో గుంతపై సిమెంట్ బిళ్ల వేసి మూసి వేయించారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేసిన సాక్షికి కృతజ్ఞతలు తెలిపారు. కల్వర్టుకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి

ఇల్లంతకుంట: మండలంలోని కందికట్కూర్, వంతడుపుల, వల్లంపట్ల, ఓబులాపూర్, వెల్జిపూర్, దాచారం గ్రామాల్లో 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు, ఎంపీపీ వెంకటరమణారెడ్డి, వైస్‌ఎంపీపీ శ్రీనాథ్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు అండ



బాధితురాలికి చెక్కు అందిస్తున్న కళ

సిరిసిల్లటౌన్: పారిశుధ్య కార్మికులకు ఆపత్కాలంలో భవిష్యనిధి పథకం అండగా నిలుస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన గడ్డి కాశయ్య అనే పారిశుధ్య కార్మికుడి భార్య రేణుకకు శుక్రవారం భవిష్యనిధి డబ్బులు రూ.8,04,441 విలువైన చెక్కును అందించి మాట్లాడారు. మున్సిపల్ కార్మికులందరికీ భవిష్యనిధి, ఇన్సూరెన్స్ సౌలభ్యాన్ని కల్పిస్తున్నట్లు వెల్లడించారు. బాధిత కుటుంబానికి ధైర్యాన్ని అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెల్దండి సమ్మయ్య, వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, మేనేజర్ మీర్జా ఫసహత్ అలీబేగ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.సత్యనారాయణ, పీఎఫ్ రీజనల్ కమిషనర్ సెల్వట్కార్ తానయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఉయ్యాలలు అందజేత



వేములవాడఅర్బన్: ఏరియా ఆసుపత్రిలో మొదటి కాన్పులో నార్మల్ డెలివరీలో ఆడబిడ్డకు జన్మనిచ్చిన జ్యోతి, స్వాతి, షేక్‌నాజరీన్, అఖిలకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహేశ్‌రావు, డాక్టర్ సింధు ఉయ్యాలలను శుక్రవారం అందజేశారు.

ముస్తాబైన శివాలయాలు



సిరిసిల్లటౌన్: రాజరాజేశ్వరాలయం



ముస్తాబాద్: శివకేశవుల ఆలయం



చందుర్తి: ఎన్గల్ శివాలయం



ఎల్లారెడ్డిపేటలో శివాలయం

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని శివాలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాల వెలుగులో ఆలయాలు మెరిసిపోతున్నాయి. ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. దైవదర్శనానికి క్యూ లైన్లు సిద్ధం చేశారు. – సాక్షి నెట్‌వర్క్

అభివృద్ధి పనులతోనే ప్రజల్లో గుర్తింపు

- వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు

కోనరావుపేట: గ్రామాల్లో వైద్య శిబిరాలు, గోడలకు పోస్టర్లు ఏర్పాటు చేసినంత మాత్రనా ప్రజల్లో అభిమానం సంపాదించలేమని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు అన్నారు. కోనరావుపేట మండలం నాగారంలో రూ.20 లక్షలు ఈజీఎస్ నిధులతో గ్రామపంచాయతీ భవనానికి శుక్రవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించి, గుట్టపై జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. తాము రాజకీయాల్లోకి రాకముందు నుంచి వేములవాడ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఏడాదిలో రూ.వందలాది కోట్లు సంపాదిస్తున్న ప్రతిమ, చల్మెడ ఆస్పత్రుల యాజమాన్యాలు రూ. కోటి ఖర్చు పెట్టి వైద్య శిబిరాలను నిర్వహించడం పెద్ద విషయమేమీ కాదన్నారు. వైద్య కళాశాలలో ఒక్క సీటుకే రూ.2 కోట్ల మేర కట్టాల్సి ఉంటుందన్నారు. ఇటీవల వచ్చి మేము సేవలందిస్తున్నామని గొప్ప చెప్పుకోవడమే తప్ప ఏమీలేదన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావు, జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సెస్ వైస్‌చైర్మన్ తిరుపతి, సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య, వైస్‌చైర్మన్లు భూంరెడ్డి, మహేశ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

యూనియన్ బ్యాంక్ ప్రారంభం

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం రుద్రవరం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేసిన భవనంలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్‌ను వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు, జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ శుక్రవారం ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే రేగులపాటి పాపారావు, ఎంపీపీ బూర వజ్రమ్మ, జెడ్పీటీసీ మ్యాకల రవి, సర్పంచ్ ఉరడి రాంరెడ్డి, ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణస్వామి, పీఏసీఎస్ చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు, ఉరడి ప్రవీణ్ ఉన్నారు.



ఓపెన్ జిమ్‌లో కార్మికులు

వేములవాడరూరల్: వేములవాడ శివరాత్రి కోసం విధులు నిర్వహించేందుకు వచ్చిన వివిధ గ్రామాల కార్మికులు పనులు ముగిసిన తరువాత ఓపెన్ జిమ్‌లో సేద తీరారు. వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న ఈ ఓపెన్ జిమ్‌లో వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్మికులు మధ్యాహ్నం సమయంలో జిమ్‌తో సంతోషంతో ఇలా పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

గంభీరావుపేట: మండలంలోని దమ్మన్నపేటలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు శుక్రవారం భూమి పూజ చేశారు. త్వరలోనే పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ, జెడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సర్పంచ్ లక్ష్మీ, ఎంపీటీసీ కవిత, సెస్ డైరెక్టర్ నారాయణరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, నాయకులు పాల్గొన్నారు.

'కారు' బొమ్మ ఆవిష్కరణ

గంభీరావుపేట: మండలం రాజేశ్వర్‌రావునగర్ గ్రామంలో సిరిసిల్ల, కామారెడ్డి ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ గుర్తు 'కారు' బొమ్మను శుక్రవారం టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ, జెడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సర్పంచులు పావని, బాలరాజు, శ్రీధర్‌పంతులు, రాజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్ పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న టెస్కాబ్ చైర్మన్

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

చందుర్తి: మండలంలోని జోగాపూర్ గ్రామంలో రూ.3.50 లక్షలతో ఏర్పాటు చేసిన విద్యుత్ అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను సెస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, జెడ్పీటీసీ నాగం కుమార్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకల పర్శరాములు, ఉపసర్పంచ్ గంట మల్లేశం, రుద్రంగి ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, చందుర్తి సింగిల్‌విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, మండల కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

తొమ్మిదేళ్ల పాలనలో కేసీఆర్ చేసిందేమి లేదు

ఇల్లంతకుంట: తొమ్మిదేళ్ల పాలనలో సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు చేసిందేమి లేదని బీజేపీ మండల అధ్యక్షుడు బెంద్రం తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని సిరికొండ, పెద్దలింగాపూర్ గ్రామాల్లోని శక్తి కేంద్రాల్లో బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎల్లయ్య, అశోక్, స్వామి, ప్రసన్న, రజినికాంత్, సంతోష్, రాజు, నవీన్, బాలయ్య, మహిపాల్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

తంగళ్లపల్లి: మండలం బద్దెనపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం చిరుధాన్యాల వినియోగం, ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ పద్మ, వ్యవసాయ విద్యార్థినిలు పి.సాయితేజస్విని, ఎ.ప్రణీత, సీహెచ్.సాయిశ్రీజ, పి.రజిత, పి.శివాని, ఎస్.రుచిత పాల్గొన్నారు.

జిల్లా స్థాయి జ్ఞానపరీక్షలో విద్యార్థుల ప్రతిభ

ఎల్లారెడ్డిపేట: మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు జిల్లా స్థాయిలో స్వేరోస్ అధ్వర్యంలో నిర్వహించిన జ్ఞాన పరీక్షలో ప్రతిభ కనచర్చి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. శుక్రవారం వీరికి మెడల్స్‌తో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. వీరిని జిల్లా స్థాయికి ఎంపిక చేస్తున్నట్లు స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు మారుపాక రాజు పాల్గొన్నారు.

నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు అందించాలి

తంగళ్లపల్లి: అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు అందించాలని లేనిపక్షంలో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందించాలని సీపీఎం మండల కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ఇందిరమ్మకాలనీ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోడం రమణ, మోర అజయ్ మాట్లాడుతూ మండలానికి సంబంధించి ఎంతోమంది ఇల్లు లేని నిరుపేదలుండగా, కేవలం 565 డబుల్ బెడ్రూం ఇళ్లను మాత్రమే కేటాయించారన్నారు. ఈ నెల 22న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేస్తామని హెచ్చరించారు. అర్హులైన లబ్ధిదారులందరూ దరఖాస్తు ఫారాలతో ఈ నెల 22న తాడూర్ ఎక్స్ రోడ్డు వద్దకు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల శాఖ సభ్యులు శ్రీరాముల రమేష్ చంద్ర, కూచన శంకర్, జెల్ల సదానందం, ఆడెపు శుభోశేఖర్, దూస రాజమల్లు, లింగంపేట రవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోడం రమణ

కంటివెలుగు శిబిరాలు ప్రారంభం

ఇల్లంతకుంట: మండలంలోని గొల్లపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ వెంకటరమణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో మీర్జా, ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

సిరిసిల్లటౌన్: స్థానిక ఐదో వార్డులో కంటివెలుగు శిబిరాన్ని చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. కౌన్సిలర్ అరుణ టీఎస్‌పీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, వైస్‌చైర్మన్ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్‌లో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ కేతిరెడ్డి అరుణ ప్రారంభించారు. వైస్‌ఎంపీపీ సుమలత, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీదేవి పాల్గొన్నారు.



తంగళ్లపల్లి: మండలం బద్దెనపల్లిలో శుక్రవారం కంటివెలుగు శిబిరాన్ని ఎంపీపీ పడిగెల మానస ప్రారంభించారు. స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో పి.లచ్చాలు, ఎంపీటీసీ ప్రసూన, సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్, నాయకులు పాల్గొన్నారు.

రుణమాఫీని మరిచిన ప్రభుత్వం



మాట్లాడుతున్న శీలం రాజు

ఎల్లారెడ్డిపేట: రైతులకు రుణమాఫీ ఇవ్వాలనే హామీని రాష్ట్ర ప్రభుత్వం మరించిపోయిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు అన్నారు. మండల కేంద్రంలో ప్రజాగోస బీజేపి భరోసా శక్తి కేంద్రం కార్నర్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తానంటూ రైతులను మోసం చేశారని ఆరోపించారు. రైతుబంధు పేరుతో కొన్నివేల ఎకరాలు ఉన్నవారికి లబ్ధి చేకూరుస్తుందని సామాన్యులకు మధ్య తరగతి కౌలు రైతులకు ఎటువంటి లాభం లేదన్నారు. శక్తి కేంద్రం ఇన్‌చార్జి బందారపు లక్ష్మారెడ్డి, నేవూరి శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి, బూత్ అధ్యక్షుడు మానుక బాబు పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం



తంగళ్లపల్లి: మండలం బద్దెనపల్లి గ్రామ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో శుక్రవారం 10వ తరగతి, ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన రూరల్ సీఐ బి.ఉపేందర్, ఎస్సై పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ దర్శనాల పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీదుర్గామాతకు వస్త్రాలంకరణ

ఎల్లారెడ్డిపేట: స్థానిక శ్రీ దుర్గామాత నూతన ఆలయంలో అమ్మవారికి వస్త్రాలంకరణ సందర్భంగా జెడ్పీటీసీ చీటి లక్ష్మణరావు శుక్రవారం సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. సెస్ డైరెక్టర్ కృష్ణహరి, ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, సర్పంచ్ ప్రభునాయక్, డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.